# నియోజకవర్గాన్ని పట్టించుకోని ఎంఎల్ఏ

### మంత్రి పదవి కోసం ఢిల్లీకి చక్కర్లు
### భూకబ్జాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు
### చార్జిషీట్ విడుదల చేసిన బిజెపి నాయకులు



బెల్లంపల్లి, డిసెంబరు04 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి గురించి పట్టించుకోకుండా మంత్రి పదవి కోసం ఎంఎల్ఏ గడ్డం వినోద్ ఢిల్లీలో చక్కర్లు కొడుతున్నారని మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి తీవ్రంగా విమర్శించారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలో బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి గురించి చార్జిషీట్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిందని అన్నారు. అధికారం చేపట్టి సంవత్సరం గడిచినా ఆరు గ్యారంటీలను మర్చిపోయారని విమర్శించారు. రెండు లక్షలు రూపాయలు రైతు రుణాలు మాఫీ చేస్తామని అనేక కొర్రీలు పెట్టి రైతులను మోసం చేశారని అన్నారు. ఎకరానికి 15000 రూపాయలు రైతు బంధు ఇస్తామని ఎందుకు మోసం చేశారని నిలదీశారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 ఇస్తామని వారి నోట్లో మట్టి కొట్టారని తెలిపారు. పేదలకు ఇండ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, నిరుద్యోగ భృతి 5000 ఇస్తామని మోసం చేశారని అన్నారు. బెల్లంపల్లి ఎంఎల్ఏ గడ్డం వినోద్ నియోజకవర్గాన్ని అభివృధి చేస్తానని గెలిచి, మంత్రి పదవి కోసం ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారని ఘాటుగా విమర్శించారు.

ఆయన స్థానికంగా ఉండకుండా హైదరాబాద్లో ఇంటికే పరిమితమయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆస్తులను, భూములను దోచుకుంటున్నారని, వారికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ప్రజల కోసం పని చేస్తున్న భారతీయ జనతా పార్టీకి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సంతోష్, జాయింట్ కన్వీనర్ రాజూ లాల్ యాదవ్, మండలాల అధ్యక్షులు రామయ్య యాదవ్, శైలెందర్ సింగ్, సంపత్, భరత్, కల్యాణి, శ్రీనివాస్ , కమల, శ్రావణ్, సంగీత, శేతల్, మండలాల ప్రధాన కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

# అనధికారికంగా విధులకు డుమ్మా కొడితే శాఖ పరమైన చర్యలు

### జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రమేష్ కుమార్

కల్వకుర్తి డిసెంబర్ 04(వుదయం ప్రతినిధి)జిల్లాలో ఎవరైనా ఉపాధ్యాయులు పాఠశాలలకు సమయపాలన పాటించకుండా, పాఠశాలలకు అనధికారికంగా విధులకు దుమ్మా కొడితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవికుమార్ అన్నారు



బుధవారం నాడుడిఇఓగా బాధ్యతలు తీసుకున్న తొలిరోజే ఆకస్మికంగా కల్వకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి గణిత శాస్త్ర బోధించిన డీఈఓ,పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలి, డిఇఓ ఎ.రమేష్ కుమార్ ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా నూతన డీఈఓ ఎ.రమేష్ కుమార్ అన్నారు.

నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్న తొలిరోజు బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు.పదవ తరగతి సిలబస్, ఫలితాల పెంపు, మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర వాటిపై ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇచ్చారు.పాఠశాల వసతులు తదితర వివరాలపై ఉపాధ్యాయులతో సమీక్షించి అడిగి తెలుసుకున్నారు.

ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో అర్థవంతంగా విద్యాబోధన చేసి 100% ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు.

పదో తరగతి విద్యార్థుల తరగతి గదిలో గణిత సబ్జెక్ట్ లొ విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, గణిత సబ్జెక్ట్ ను డిఇఓ బోధించారు.

గణితంలో పలువురు విద్యార్థుల సందేహాలను డిఇఓ నివృత్తి చేశారుజిల్లాలో ఎవరైనా ఉపాధ్యాయులు పాఠశాలలకు సమయపాలన పాటించకుండా, పాఠశాలలకు అనధికారికంగా విధులకు దుమ్మా కొడితే శాఖ పరమైనచర్యలు తప్పవన్నారు.డీఈఓ వెంట ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, కల్వకుర్తి ఎంఈఓ శంకర్ నాయక్, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు

# రుణాల పంపిణీలో లక్ష్య సాధనకు కృషి చేయాలి,

### యువతను ప్రోత్సహించాలి,
### జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్,
### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

నాగర్ కర్నూల్ డిసెంబర్ 04(వుదయం ప్రతినిధి) రుణాల పంపిణీలో ఆయా రంగాలకు నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేకించి పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపినారు . బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లాలోని బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గత జూన్, సెప్టెంబర్ , త్రైమాసికంలో జిల్లా పనితీరును సమీక్షించడానికి సమావేశం నిర్వహించారు. 2024-25 కు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి బ్యాంకుల వారీగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సమీక్షించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ బ్యాంకర్లు, ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా



సమీక్ష జరుపుతూ, 100 శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం వర్తింపజేసిన రుణమాఫీ ద్వారా అర్హులైన ప్రతి రైతు లబ్ది పొందేలా చూడాలన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ , డిఆర్డిఏ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదుపరి సమావేశం నాటికి పరిస్థితిలో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డి ఆర్ డి ఎ పి డి చిన్న ఓబులేసు, డిపిఓ రామ్మోహన్ , ఎస్సీ సంక్షేమ అధికారి రాంలాల్, బీసీ సంక్షేమ శాఖ అధికారి కాజా నజీమ్ ఆలి ,లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, ఆయా బ్యాంకుల మేనేజర్లు మెప్మా, , డీఐసీ, కేవీఐసీ, ఆర్బీఐ, నాబార్డుతో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకుసంపూర్ణ టీకా కరణ మన లక్ష్యం

### క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ సూపర్ వైజర్ లదే బాధ్యత
### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వి. స్వరాజ్య లక్ష్మి



నాగర్ కర్నూల్ డిసెంబర్ 04(వుదయం ప్రతినిధి) గర్భవతులకు చిన్నారులకు సంపూర్ణ టీకా కరుణ మన లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వి.స్వరాజ్ లక్ష్మి అన్నారు బుధవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వైద్యాధికారులకు మరియు పర్యవేక్షణ సిబ్బందికి ఒక రోజు టీకాకరణ పైప్రత్యేక శిక్షణను జిల్లా కలెక్టర్ భవన సమావేశ హాల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వి. స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ వైద్య సిబ్బంది గర్భవతులను నమోదు చేసుకున్న వెంటనే ధనుర్వాత టీకాను,పుట్టిన చిన్నారి నుంచి 16 సంవత్సరాల వయసు వరకు 12 ప్రాణాంతక వ్యాధులు రాకుండా 100% టీకా కరుణ లక్ష్యాన్ని సాధించాలన్నారు.

ఈ టీకాలను ప్రతి తండా,గ్రామములో,పట్టణంలోని వార్డులలో ముందస్తు ప్రణాళిక ప్రకారము నిర్వహించాలని, మహిళ ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు,ఇతర వైద్య సిబ్బంది టీకా కరణ కార్యక్రమం నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.జిల్లాటీకా కరణ అధికారి డాక్టర్ కె. రవికుమార్ నాయక్ మాట్లాడుతూ వ్యాక్సిన్ లను భద్రపరచడం,కోల్డ్ చైన్ మెయింటైన్ చేయడం,జాతీయ ఇమ్యునైజేషన్ షెడ్యూల్, టీకా కరణవల్ల కలిగే దుష్పరిమానాలను ఏ విధంగా నివారించాలి,ఏ విధంగా అరికట్టాలో దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా వివరించారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ అజహర్ మాట్లాడుతూ సమాజంలో ఏమైనా అనుమానిత పోలియో,తట్టు,రూబెల్లా, కోరింత దగ్గు,కంఠసర్పి, ధనుర్వాతము తదితర వ్యాధులపై ప్రత్యేక నిఘా ఉంచాలని,15 సంవత్సరాల చిన్నారుల్లో ఏమైనా అనుమానిత లక్షణాలు కనిపించిన వెంటనే జిల్లా టీకాకరణ అధికారికి వెంటనే తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ఎం.వెంకట దాస్, డాక్టర్ కృష్ణమోహన్, రాష్ట్ర సర్వేలేన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజార్ డాక్టర్ మురారి రాజేంద్ర ప్రసాద్,సీనియర్ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ జ్యోత్స్న, టెక్నికల్ మేనేజర్ దామర, జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన పై సాంస్కృతిక సారధి కళాప్రదర్శన





సంగారెడ్డి జిల్లా /జహీరాబాద్ డిసెంబర్04(వుదయం ప్రతినిధి): నియోజకవర్గం లోని హుగ్గెల్లి, కాశింపూర్, గోపన్పల్లి గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారి ప్రజాపాలన ప్రగతిని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గారి ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి సంగారెడ్డి జిల్లా కళాకారులు ఆట మాట పాటల ద్వారా పాటలు పాడి ప్రజలను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ పాటల ద్వారా ప్రజలకు వివరించారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీల అమలు యొక్క అభివృద్ధి పథాన్ని వివరించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీటీసీ, కార్మిక సంఘం నాయకులు హుగ్గెల్లి రామన్న మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రైతులకు రుణమాఫీ, యువ వికాసం, ఉద్యోగ నియామకాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షలకు పెంపు, మహిళలకు వడ్డీలేని రుణాలు, స్కిల్ యూనివర్సిటీ వంటి తదితర పథకాలను ప్రభుత్వం అందిస్తున్నది అని ప్రభుత్వాన్ని అభినందిస్తూ ప్రజలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. సంక్షేమ పథకాలపై కళాకారులు పాటలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో హుగ్గెల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాజు, హుగ్గెల్లి తాండ మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ పాల్గొన్నారు.కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం టీమ్ లీడర్ ఆయిదాల సునీల్, డి.రమేష్, ఎన్. దుర్గేష్, ఎస్. మల్లేష్, పి సంధ్య, ఈ.వినేష్, బి. నవీన్ పాల్గొని కళా ప్రదర్శన నిర్వహించారు.

# మైనార్టీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ రాంరెడ్డి





సంగారెడ్డి జిల్లా / జహీరాబాద్ డిసెంబర్04(వుదయం ప్రతినిధి): జహీరాబాద్ మండల పరిధిలోని అల్గోల్ మైనార్టీ గురుకుల పాఠశాలను రెవెన్యూ డివిజనల్ అధికారి రాంరెడ్డి బుధవారం మధ్యాహ్న సమయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు

.పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని వారిని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ అధికారికి విద్యారిని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థుల ఆహారం అందించే విషయం లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వసతి గృహం అధికారులకు ఆదేశాలు జారిచేశారు.వెంటా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బిక్షపతి,తహసీల్దార్ రవీందర్, ఎం ఈ ఓ ఎం. బస్వరాజ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి వసంత తదితరులు పాల్గొన్నారు.

# రెండు ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం.

### ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ .

బెజ్జూర్ డిసెంబర్ 4 ( వుదయం ప్రతినిధి ) కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి పార్టీ సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ దండ విట్టల్ అన్నారు. బెజ్జూర్, చింతలమానపల్లి మండల కేంద్రాల్లో బుధవారం కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలో



అటవీశాఖ అనుమతి లేక రోడ్ల నిర్మాణం ఆగిపోయిందని దీనికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అనుమతులు తెప్పించి నిర్మాణాలు పూర్తిస్తే ఇస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నందున నిధుల కొరత వల్ల అభివృద్ధి జరగడంలేదని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిధులను కూడా విడుదల చేయడం లేదని, కేంద్రం ఇచ్చిన నిధులను రాష్ట్రం పక్కదారి పట్టిస్తుందని ఎమ్మెల్యే ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి వాటా నిధులు ఇవ్వడం లేదని ఎమ్మెల్సీ గండెవిటల్ ఆరోపించారు. అనంతరం ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ ఇద్దరం కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం రాష్ట్రం నుండి అధిక నిధులు తెప్పించి అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ,అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా చెరుకుపల్లి నరేందర్ గెలుపు.



బయ్యారం(వుదయం ప్రతినిధి)డిసెంబర్ 4.ఇల్లందు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా చెరుకుపల్లి నరేందర్ గెలుపొందడం జరిగింది. దీనితో యూత్ కాంగ్రెస్ లో నూతన ఉత్తేజంతో పని చేయనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను గ్రామ గ్రామాన చాటి చెబుతూ సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన దక్షతను ప్రతి పల్లెకు వివరిస్తామని తెలిపారు.

ఈ ఎన్నిక పట్ల బయ్యారం రైతు సహకార సంఘం చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు నూతనంగా ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు. యూత్ కాంగ్రెస్ నుండి ఎన్నికైన యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ మాట్లాడుతూ నా విజయానికి సహకారం అందించిన ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య,ఇతర ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు.

# కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షునిగా రాజు.

మహబూబాబాద్ చిన్న గూడూరు/( వుదయం ప్రతినిధి) చిన్న గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా దాసరి రాజు ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఆగస్టు నెలలో జరిగిన ఆన్లైన్ ఓటింగ్ లో దాసరి రాజు ముదిరాజ్ విజయం సాధించారు. 12 మంది అభ్యర్థులు పోటీ పడగా అందరి మీద 37 ఓట్ల ఆదిక్యంతో విజయం సాధించారు. మొత్తం రాజు కు పోలిన ఓట్లు 247. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నా నామినేషన్ నాటి నుంచి నేటి వరకు అన్ని విధానాల సహాయం చేసిన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు రావుల రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునీగంటి కమలాకర్, యువ నాయకులు రావుల ప్రమోద్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నా ఎన్నికలకు నా వెంటే తిరిగి నాకు ఓటింగ్ చేయించిన యువ నాయకులకు, వెంటే తిరిగిన మిత్ర బృందాని కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



### మోయిజ్, ఇర్షాద్, జాహిర్ హుస్సేన్ కుటుంబాలను పరామర్శించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.



బెజ్జూర్ డిసెంబర్ 4 ( వుదయం ప్రతినిధి )బెజ్జూర్ మండలం గోల్కొండ గ్రామానికి చెందిన మోయిజ్, ఇర్షాద్, జాహిర్ హుస్సేన్ లు ఇటీవలే సోమిని గ్రామం వద్ద ప్రాణహిత నదిలో మునిగి పరమపదించారు. సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు బుధవారం వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి.

### సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా.





బెజ్జూర్ డిసెంబర్ 4 ( వుదయం ప్రతినిధి )విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల అన్నారు. బుధవారం బెజ్జూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం, గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనం శాల, వంటగది మరుగుదొడ్లు ,కూరగాయలు, బియ్యం ,పప్పులు తదితర వస్తువులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పలు సూచనలు చేశారు.

తాజా కూరగాయలు వాడాలని సూచించారు. కాలం చెల్లిన వంట సరుకులు పంపిణీ చేసినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి సమగ్ర సర్వే కంప్యూటర్ పరిశీలించి వేగవంతం చేయాలని సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ భూమేశ్వర్ ,ఎంపీడీవో గౌరీ శంకర్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలకు ఉడిపి మఠాధిపతి శ్రీ విద్యాదీశ తీర్థ స్వామీజీకి ఆహ్వానం



అలంపూర్ డిసెంబర్ 4 (వు దయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో కలియుగ వైకుంఠం ఆది శిలాక్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభప్రతిష్ట మహా కుంభాభిషేకం విగ్రహ ప్రతిష్టలు బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఉడిపి ఫలిమారు మఠాధితులు శ్రీశ్రీశ్రీ విద్యాదీశ తీర్థ స్వామిని దేవాలయము తరపున పట్వారి అరవిందరావు, మఠాధికారి మధుసూదనాచారి, అధ్యమద్వేషాచారి ఆహ్వానించారు. ఈ మేరకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

### బెజ్జూర్ ప్రధాన చౌరస్తాలో వాహనాల తనిఖీ చేసిన ఎస్సై ప్రవీణ్ కుమార్.



బెజ్జూర్ డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి) బెజ్జూరు మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బుధవారం ఎస్సై ప్రవీణ్ కుమార్ వాహనాలు తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వాహనదారులు వాహనాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అలంపూర్ ఆస్పత్రిని సందర్శించిన న్యాయమూర్తి మిథున్ తేజ



అలంపూర్ డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి) అలంపూర్ పట్టణంలోని టీజీ వెంకటేష్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆస్పత్రిని బుధవారం అలంపూర్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్, తాలూకా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మిథున్ తేజ సందర్శించారు. వికలాంగుల, మానవహక్కుల దినోత్సవంల సందర్భముగా ఆస్పత్రిని సందర్శించిన న్యాయమూర్తి ఆస్పత్రిలోని పేషంట్లకు పండ్లు పంపిణి చేసారు. ఆస్పత్రిలోని పేషంట్లను వైద్యసేవలు ఏవిధంగా అందుతున్నాయని, ఆస్పత్రిలో ఏవిధమైన సేవలు అందుబాటులో ఉన్నాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ అడిగి తెలుసుకొన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. మహిళా వైద్యులు అందుబాటులో లేరని, ఉండే విధంగా చూడాలని సూపరింటెండెంట్కు తెలిపారు. డెలివర్ సమయంలో సిజరిన్ అవసరం అయితే ఎక్కడికి పంపుతారని వైద్యులను అడిగారు. అంబులెన్సు అందుబాటులో ఉందా అని తదితర సేవల గురుంచి అడిగి తెలుసుకొని మంచిగా, జాగ్రత్తగా వైద్యసేవలందించాలని వైద్యులకు సూచించారు. న్యాయమూర్తి వెంట అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్ , న్యాయవాదులు నారాయణ్ రెడ్డి , వెంకటేష్ , వెంకట్రాముడు, గజేంద్రర గౌడ్, లోక్ అదాలత్ సిబ్బంది సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెసు జిల్లా అధ్యక్షులుగా బీరం రాజేష్

### జగిత్యాల టౌన్ యూత్ కాంగ్రెసు అధ్యక్షులుగా పరీక్షిత్ రెడ్డి





జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 04(వుదయం):ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో హోరా హోరీ పోటీలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆశీస్సులతో బరిలో దిగిన అభ్యర్థులలో జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రాజేష్,జగిత్యాల నియోజకవర్గ యూత్ అధ్యక్షులు నల్ల స్వామిరెడ్డి, జగిత్యాల పట్టణ యూత్ అధ్యక్షులు తాటిపర్తి పరీక్షిత్ రెడ్డి లు ఘన విజయం సాధించారు. వీరితో పాటుగా జిల్లా వ్యాప్తంగా యూత్ కమిటీల్లో ఉపాధ్యక్షులు,జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలుగా గెలుపొందారు.జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా జగిత్యాలకు చెందిన బీరం రాజేష్ గెలుపొందారు.రాష్ట్ర యూత్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా తాటిపర్తి వినూత్న రెడ్డి భారీ మెజారితో గెలుపొంది రికార్డ్ సృష్టించారు.జగిత్యాల పట్టణానికి చెందిన యువ నాయకులు, జగిత్యాల పట్టణ యూత్ కాంగ్రెసు అధ్యక్షులుగా తాటిపర్తి పరీక్షిత్ రెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికలు జరుగగా నేడు ప్రకటించిన ఫలితాల్లో పెద్ద మెజారిటీతో విజయం సాధించారు.మూడు నెలల క్రితం యూత్ కాంగ్రెసు సభ్యత్వం ఉన్న నాయకులతో ఆన్లైన్ ఎన్నికలు నెల రోజులపాటు నిర్వహించారు.ఈ ఎన్నికలు ఉత్కంఠభరితంగా జరుగగా రాష్ట్రం నుండి జిల్లా, పట్టణ, మండల ,అసెంబ్లీ నియోజకవర్గాల వరకు అన్ని పదవులకు ప్యానల్ ఏర్పాటు చేసుకుని ఆన్లైన్ ఓటింగ్ నిర్వహించారు.ఫలితాలు ఎప్పుడెప్పుడా అనినాయకులు ఎదిరిచూస్తుండగా ఎట్టకేలకు బుధవారం యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఫలితాలు వెలువడగానే జగిత్యాలలోని ఇందిరభవన్ కు పెద్ద ఎత్తున కాంగ్రెసు పార్టీ శ్రేణులు చేరుకుని గెలుపొందిన నాయకులను అభినందించి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

విజేతలను కాంగ్రెసు నాయకులు దేవేందర్ రెడ్డి, తాటిపర్తి రామచంద్రారెడ్డి, బాలకృష్ణ రెడ్డి, చంద్రకృష్ణారెడ్డి, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, చిట్ల అంజన్న, రఘువీర్ గౌడ్, గుండా మధు, ఎన్నం మదూకర్ రెడ్డి, పుప్పాల అశోక్, గాజుల రాజేందర్, నక్క జీవన్,రేపల్లె హరికృష్ణ, తోట నరేష్ తదితరులు అభినందించారు.

## జగిత్యాలలో బైండోవర్ ఉల్లంగిచడంతో లక్ష జరిమానా విధింపు



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 04( వుదయం ):జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామంలో నాటుసారా అమ్ముతూ పట్టుబడిన ఇదునూరి చందు పై కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందర ఒక సంవత్సర కాలానికి లక్ష రూపాయలకు బైండోవర్ చేయగా, అతను బైండోవర్ ను అతిక్రమిస్తు మళ్ళీ గుడుంబా అమ్మడంతో అతనిపై కేసు నమోదు చేసి జగిత్యాల రూరల్ తహసీల్దార్ ముందర హాజరు పరచడంతో అతనికి 1,00,000 (లక్ష రూపాయలు) జరిమానా విధించడం తో ఈరోజు ఇదునూరి చందు లక్ష రూపాయలు చలానా కట్టి ఆ రసీదు ను ఎక్సైజ్ సీఐ సర్వేష్ కు అందించారు.ఈ సందర్భంగా జగిత్యాల అబ్కారీ సీఐ సర్వేష్ మాట్లాడుతూ జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చెయ్యడం,కలిగి ఉండటం, అమ్మడం,రవాణా చెయ్యడం మరియు నాటుసారా ముడిసరుకు కలిగి ఉన్నట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## న్యాస్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కేంద్ర అబ్జర్వర్



ముధోల్, డిసెంబర్4 (వుదయం ప్రతినిధి) మండల కేంద్రమైన బాసరలోని నాగభూషణం విద్యాలయంలో బుధవారం నాస్ -2024 సర్వే అబ్జర్వర్ సందీప్ (సీబీఎస్సీ) పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. 9వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న పరీక్షను పరిశీలించి సలహాలు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట ఏసిజిఈ ఎస్. పద్మ, మండల విద్యాధికారి గడ్పాలె మైసాజీ, రవీందర్, నాగభూషణ పాఠశాల ప్రిన్సిపాల్ బాబురావు జారికొటే, తదితరులున్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయం...

### : నర్సారెడ్డి భూపతి రెడ్డి



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 4,(వుదయం ప్రతినిధి ),కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడి మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన వారోత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ లో నియోజకవర్గ కో ఆర్డినేటర్ డా.శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ తో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయం అని తెలిపారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ వారిని సన్మానించి నూతన దుస్తులు అందజేసారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు గణేశ్,రాష్ట్ర ఓబిసి సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ వరమ్మ-ఐలయ్య గౌడ్, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, దస్తగిర్ ఖాన్, ఆంజనేయులు నియోజకవర్గ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం



సంగారెడ్డి జిల్లా ( డిసెంబర్ 4) వుదయం దినపత్రిక జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను బార్ వైస్ ప్రెసిడెంట్ మానెన్న గారు, ప్యానెల్ అడ్వకేట్లు రుద్రయ్య స్వామి గారు, ముజహిద్ అలీ గారు సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. భవిత కేంద్రంలో విద్యార్థులతో న్యాయవాదులు ముచ్చటించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని, వీలైనంతవరకు సమస్యలపై స్పందించి తగిన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, భవిత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశా ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన

### కలెక్టరేట్ ముందు ఆశాల నిరసన





జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 04( వుదయం ):వైద్య శాఖలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు గత రెండేళ్ల క్రితం లెప్రసి,పల్స్ పోలియో ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ,వాటిని చెల్లించిన పిదపనే కొత్త సర్వేలను చేయించాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా కన్వీనర్ సులోచన ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేస్తున్న ఆశాలు పెద్ద ఎత్తున చేరుకుని జిల్లా కలెక్టరేట్ వద్ద బుధవారం నిరసన చేపట్టారు. కలెక్టరేట్ లోకి వెళ్లి సంబంధిత అధికారి కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇద్దామన్నఆశాలను లోనికి వెళ్ళనియకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు అడ్డుకున్నారు. ప్రభుత్వం మా సమస్యలను తీర్చడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆశాలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ ఆశాల సర్వే డబ్బుల విషయంలో మా నాయకులు కమిషనర్ కార్యాలయం అధికారులు డబ్బులు విడుదల చేశామని చెబుతు ప్రొసీడింగ్ ఆర్డర్ చుపెట్టారని జిల్లా అధికారులను అడిగితే మాకు రాలేదని నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. ప్రోసిండింగ్ ఆర్డర్ ఉంటే డబ్బులు రాలేదని జిల్లా అధికారులు సమాధానం చెబుతున్నారని ప్రభుత్వ అధికారులు రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నారని సులోచన మండిపడ్డారు. బకాయిలు చెల్లించకుండా మళ్ళీ డిసెంబర్ 2 నుండి మళ్ళీ లెప్రసి సర్వేలు చేయమనడం సమంజసం కాదన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించి పిదపనే కొత్త సర్వేలు చేస్తారని, ప్రభుత్వం ఈ విషయంలో ఆశాలకు న్యాయం చేయాలని ఇందూరి సులోచన కోరారు.

అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కి ఆశాలు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మమత, సుజాత, లావణ్య,పద్మ, స్వప్న, రజిత, స్వప్న,విజయ, జమున, రూప, యశోద, లక్ష్మీ, అనూష,జ్యోతి, సుశీల, భాగ్య,భాగ్యలక్ష్మి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహనా..

## జహీరాబాద్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం. కాశీ నాథ్..



సంగారెడ్డి జిల్లా( డిసెంబర్ 4) వుదయం దినపత్రిక జహీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కకళాశాలలో బుధవారం సైబర్ జాగ్రత్త దివాస్ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డి వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం. కాశీ నాథ్, ఎస్సైటు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ ఐ కాశీ నాథ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహనా కల్పించారు. సైబర్ నేరాలు జరిగినప్పుడు ఏ విధంగా దాని ప్రివెంట్ చేయాలని నిర్మూలించడానికి మనం ఏ విధంగా ఫాలో అవ్వాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా సైబర్ నేరాల నివారణ కోసం 1930 నెంబర్ వాడాలని, ఎన్ సి ఆర్ పి పోర్టల్ వాడాలని సూచించారు. ఈ మధ్యకాలంలో జరుగుతున్న డిజిటల్ అరెస్ట్ గురించి కూడా కులంకుశంగా వివరించడం జరిగింది. ఎలాంటి గుర్తుతెలియని కాల్స్ వచ్చినా, గుర్తుతెలియని లింక్స్ వచ్చిన, ఎలాంటి ఏపికె ఫైల్స్ మీ మీ వాట్సాప్ గ్రూపులో వచ్చినప్పుడు మీరు వాటిని క్లిక్ చేయకుండా ఉండాల్సిందిగా కోరడం జరిగింది. ఒకవేళ క్లిక్ చేస్తే మీ ఫోన్లో సేవ్ అయినటువంటి మీ బ్యాంకు ఖాతా వివరాలు మీ ఆధార్ కార్డు వివరాలు వారు దొంగలించి మీ దగ్గర నుంచి మీ అకౌంట్ లోని నగదును ఖాళీ చేసే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం...

## బీజేపీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూరి రాజశేఖర్ రెడ్డి..





జహీరాబాద్ వుదయం దినపత్రిక డిసెంబర్ 04:సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద బుధవారం జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో అసెంబ్లీ కన్వీనర్ జగన్నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా బీజేపీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూరి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం పాలన వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జహీరాబాద్ ప్రాంతంలో చెరుకు రైతులను అధికంగా ఉన్నప్పటికీ ఇక్కడ ఉన్నా చెరుకు రైతులకు మద్దతుగా నిలవకుండా ఇక్కడ రైతుల భూములను కూడా ఫార్మా కంపెనీ కోసం లాక్కోవడం తెలంగాణ రైతాంగాన్ని అలాగే చెరుకు రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉన్నా చిత్త శుద్ధి తేటతెల్లం అవుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో సాగునీరు కోసం నారింజ ప్రాజెక్ట్ వున్నప్పటికీ కనీసం జహీరాబాద్ ప్రాంత ప్రజలకు నిరుపయోగంగా మారడం దురదృష్టకరమని అన్నారు. ప్రస్తుతం ఈ జిల్లా నుండి వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న దామోదర రాజనర్సింహ జహీరాబాద్ ప్రాంతలో ఇప్పటికే వాయుకాలుష్యంతో ప్రజలు సతమతం అవుతున్న కూడా వారి ఆరోగ్యం పట్ల ఎలాంటి ఆలోచన లేకుండా ఇక్కడి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడటం వారు ఈ ప్రాంత ప్రజలపై చూపిస్తున్న ప్రేమకు నిదర్శనమని తెలిపారు. ఈ ప్రాంతలో ఇటీవలే వక్ఫ్ బోర్డు కూడా భూములు అక్రమించినట్లుగా వార్తలు రావడం రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భూములన్నీ వక్ఫ్ అధీనంలోకి వెళ్ళడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు తులం బంగారం పేరు చెప్పి ఇప్పటి వరకు ఎంత మందికి ఇచ్చారో చెప్పాలన్నారు. ఉచిత విద్యుత్ పేరుతో మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతాం అని చెప్పి మొత్తం తెలంగాణ రాష్ట్రాన్నె అంధకారంలోకి నెట్టారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కార్యక్రమ ఇంచార్జి గొల్ల భాస్కర్, మల్లికార్జున్ పాటిల్, శ్రీనివాస్ గౌడ్, సుధీర్ బండారి, బక్కయ్య గుప్తా, అరుణ కైలాస్, సుభాష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు విశ్వనాథ్ స్వామి, వివిధ మండల అధ్యక్షులు వైద్యనాథ్, బంటు విశ్వనాథ్, శ్రీకాంత్, ఓంకార్ యాదవ్, ఎంజి దుర్గయ్య , సుమ అనిల్ , శోభారాణి తదితరులు వేదిక పై ఉన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ పురి, ఉమా రాణి, బొగ్గుల సంతోష్, పూల సంతోష్, అప్పం శ్రావణ్, విశ్వనాథ్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, అరుణ్, మంజుల కైలాస్, గంగవరం మల్లేష్,జగన్, సతీష్, జగన్నాథం, సంగారెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, నాగేందర్, రమేష్, శంకర్ రెడ్డి, అశోక్,రవికుమార్ కుల్కర్ణి, వేణు కడిగే, చందు, శేఖర్, నరేష్, ఉపేందర్, కాశీనాథ్ పాటిల్, ఆఫీసర్ దిల్లర్, శ్రీనివాస్, రామ్ శెట్టి, మల్లికార్జున స్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఆమె త్యాగం వెలకట్టలేనిది. శరీర దాత వీరగోని లక్ష్మి సంస్మరణ సభలో వక్తలు





%కరీంనగర్,డిసెంబర్ 4(వుదయం ప్రతినిధి):బతుకు..అందరినీ బతకనివ్వు అనే సందేశాన్ని స్వర్గీయ వీరగోని లక్ష్మి సమాజానికి అందించిందని వక్తలు అభిప్రాయపడ్డారు. మనిషి జీవితం, నడవడిక పుస్తకాలు నేర్చితే వచ్చేవి కావన్నారు. వీరగోని లక్ష్మి త్యాగం నంఘుర్షణ వెలకట్టలేనివని కొనియాడారు.బుధవారం కరీంనగర్ భగత్ నగర్ లోని బృందావన్ గార్డెన్స్ లో జరిగిన శరీర దాత వీరగోని లక్ష్మి సంస్మరణ సభకు కవులు, రచయితలు,ఉద్యోగులు,ఉపాధ్యాయులు, రాజకీయ వేత్తలు,పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.పది రోజుల క్రితం ఉపాధ్యాయ సంఘం నాయకులు, రిటైర్డ్ ఎంఈఓ వీరగోని పెంటయ్య సతీమణి లక్ష్మి అనారోగ్యంతో మరణించగా ఆమె ఆశయం మేరకు కుటుంబ సభ్యులు పార్థీవ దేహాన్ని చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీకి సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు.కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం సంస్మరణ సభ నిర్వహించగా, ఇందులో పాల్గొన్న వ్యక్తలు మాట్లాడుతూ లక్ష్మి జీవించి ఉన్నప్పుడే కాదు, మరణించిన తరువాత కూడా సమాజానికిసందేశం ఇస్తూ పోయిందన్నారు.ఆమెను మానవీయ మహిళగా అభివర్ణించారు. మొద్దు బారిన హృదయాలున్న సమాజంలో మనం జీవిస్తున్నామని, అలాంటి సమాజంలో స్వచ్ఛమైన గోదావరి ప్రవాహం వలె లక్ష్మి ముందుకు సాగిందన్నారు. ప్రపంచ స్పృహ,లౌక్యం తెలిసిన వ్యక్తిగా ఆమెను కొనియాడారు. తాను చదువుకోకపోయినా.. సంఘర్షణలను తట్టుకొని నిలబడగలిగారని, మరణించేంతవరకు సాటివారిపై ప్రేమను కురిపిస్తూనే వచ్చారని చెప్పారు. అందుకే ఆమె చనిపోయినా, జీవితకాలం బతికి ఉండిపోతారని తెలిపారు.ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ నేత్ర, అవయువ, శరీర దానాలపై అవగాహన కల్పించారు.శరీర దానం చేసిన సందర్భంగా లక్ష్మి భర్త వీరగోని పెంటయ్య,వారి కుమారులు సురేష్ మానస, నరేష్ -కృష్ణవేణి, కూతుర్లు అల్లుండ్లు సమత-తిరుపతి సౌజన్య-శ్రీనివాస్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, సలహాదారులు తాడూరు కరుణాకర్, కరీంనగర్ పట్టణ కన్వీనర్ యస్.రాజకనకయ్య జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ సునీల్ రావ్, బిజెపి నేత చల్ల నారాయణరెడ్డి, కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘం నాయకులు రఘు శంకర్ రెడ్డి, కోల.రాజమల్లు, నారాయణరెడ్డి, ప్రముఖ కథా రచయిత అల్లం రాజయ్య, కవి అన్నవరం దేవేందర్, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్ర బాబు, రిటైర్డ్ ప్రిన్సిపల్ జి నాగేందర్, స్వర్గీయ ఆకుల భూమయ్య కుమార్తె ఆకుల కవిత, తదితరులు శరీర దాత లక్ష్మితో తమకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. తొలుత ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు.

# పేద మధ్య తరగతి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం.

## బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.



నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో నర్సంపేట నియోజకవర్గం యాత్ర ప్రముఖ కట్ల రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై ఛార్జ్ షీట్ విడుదల చేసినారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని చార్జ్ షీట్ ను బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి విడుదల చేశారు. తను మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని పత్రికా సమావేశం లో డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇల్లు లేని నిరుపేదలకు గృహ నిర్మాణానికి ఇందిరమ్మ ఇల్లు పేరిట నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తానని చెప్పారు కానీ ఇప్పటివరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు కావున ఇప్పటికైనా మీరు రాహుల్ గాంధీ ఇందిరా గాంధీ సోనియా గాంధీ సంకర గాంధీ ఏ పేరు అయన పెట్టుకో కానీ ఇచ్చిన హామీ మాత్రం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సపోటా మిర్చి పండించే ఏకైక ప్రాంతం నర్సంపేట నియోజకవర్గం కావున ఈ ప్రాంతంలో గత 40 సంవత్సరాల నుండి క్రితం నుండే ఖానాపురం మండలం అశోక్ నగర్ ప్రాంతంలో మిర్చి పరిశోధక కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముగ్గురు ఎమ్మెల్యేలు మారిన ఆ హామీ ఇప్పటి వరకు నెరవేరలేదని తెలియజేశారు. నర్సంపేట లో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణానికై కేంద్ర ప్రభుత్వం జాతియ ఆరోగ్య మిషన్ ద్వారా 67 కోట్ల పై చిలుకు నిధులను మంజూరు చేస్తే ఇక్కడి ప్రభుత్వం మెడికల్ కళాశాలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత శాసనసభ్యులు విఫలమైనారన్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా కూడా ఇప్పటివరకు తెలంగాణ ను ఎలాంటి అభివృద్ధిని నోచుకోలేదని తెలియజేశారు. మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని ఓటు వేసి అధికారంలోకి తీసుకు వస్తే పరిపాలన చేయడంలో విఫలమై ఇప్పుడు కొత్తగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని చెప్పారు. నీళ్లు నిధులు నియామకాల పేరుతో పోరాటాలు చేసి ఆత్మ బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ దొరల పాలనలో పది సంవత్సరాలు ఇబ్బంది పడిందని అందరూ ఆలోచించి మార్పు రావాలని కాంగ్రెస్ కు ఓటు వేశారు కానీ ఇప్పుడు పరిస్థితి మాత్రం దొంగల పాలనలా తయారైందన్నారు. నర్సంపేటలో కొన్ని సంవత్సరంల నుండి వెనుకబడిన ప్రాంతాలు అయినటువంటి శాంతినగర్, లెనిన్ నగర్, ఇందిరమ్మ కాలనీ, పాత నర్సంపేట, తెలంగాణ కాలనీ, వీటిని 11 సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు కనీసం వారి బాధలు చూసిన నాయకుడు లేదు ఇదేనా మార్పు రావడం అంటే అని ఆవేదన చెందారు.అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా కూడా ఇప్పటివరకు ఒక్క కొత్త రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేదు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడం కోసం ఇచ్చిన రైతు భరోసా హామీని ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే అమలు చేయాలని రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువ సంకల్పం పేరిట ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పేరిట మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని చేయని యెడల ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ నిలబడి ప్రభుత్వాన్ని మెడలు వంచి నిలదీస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, నర్సంపేట కాంటెస్టెంట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మరియు అజ్మీర శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న, జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ కుమార్ గుప్తా, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, దళిత మోర్చా జిల్లా కో కన్వీనర్ కూనమల్ల పృధ్వీరాజ్, నియోజకవర్గ యాత్ర సహప్రముఖ్ తడుక వినయ్, నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు జుర్రు రాజు యాదవ్, మరియు బోడ గోల్యా నాయక్, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు, యువ మోర్చ నాయకులు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి...

## సైబర్ నేరాలు భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం...







కోరుట్ల డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి) జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు యువతకు ప్రజలకు సైబర్ భద్రత సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యమని సైబర్ సెల్ డిఎస్పీ డి వీ రంగ రెడ్డి అన్నారు అందులో బాగంగా విద్యార్థులకు యువతకు ప్రజలకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆద్వర్యంలో సైబర్ జాగక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన నివారణకు కార్యక్రమాలు నిర్వహించార రు ప్రస్తుత%శీ% ఓఎల్ఎక్స్ మోసాలు ఏపీకే ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు అదేవిధంగా వాట్సఅప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి మాటల తీరులో మార్పు: అభివృద్ధి పై దృష్టి




పెద్దపల్లి జిల్లా: డిసెంబర్ 4 (వుదయం) ప్రతినిధి:పెద్దపల్లి జిల్లాలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ఆయన మాటల తీరు, ప్రసంగ విధానంలో మార్పు ప్రజల దృష్టిని ఆకర్షించింది. గతంలో ప్రతిపక్ష నాయకుడిగా ఘాటైన విమర్శలతో ప్రసంగించడంలో పేరుగాంచిన రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత తన ప్రసంగాలను మృదువుగా, వ్యూహాత్మకంగా మార్చుకున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

సభలో ప్రజల సమస్యలు, అభివృద్ధి ప్రణాళికలపై దృష్టి పెట్టిన రేవంత్ రెడ్డి, వరంగల్,

ఆదిలాబాద్, రామగుండం వంటి ప్రాంతాల్లో ఎయిర్పోర్టులు, పక్కా రహదారులు నిర్మాణానికి పునాదులు వేస్తామని చెప్పారు. అలాగే పెద్దపల్లి జిల్లాలో రెండు నుంచి నాలుగు కొత్త డిపోలను ఏర్పాటు చేయడం ద్వారా రవాణా సదుపాయాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.ప్రజల అభిప్రాయాలు:రేవంత్ రెడ్డి మాటల తీరులో వచ్చిన మార్పు ప్రజల్లో చర్చనీయాంశమైంది. ప్రతిపక్ష నేతగా ఉంటే ప్రత్యర్థులపై ఘాటుగా విమర్శలు చేసే ఆయన ఇప్పుడు అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడడం కొత్త మార్గం అని కొందరు పేర్కొన్నారు. ఆయన మాటల్లో ఘాటు తగ్గడం ప్రభుత్వ పరిపక్వతను సూచిస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

అభివృద్ధి వనుల ప్రాధాన్యత:సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఎయిర్పోర్టులు, డిపోలను ఏర్పాటు చేయడంతోపాటు రోడ్ల నిర్మాణానికి కొత్త ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఈ చర్యలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావటమే లక్ష్యంగా తీసుకున్న నిర్ణయాలని ఆయన పేర్కొన్నారు.విమర్శలు:ఒక వర్గం మాత్రం ఈ మార్పును వ్యూహాత్మకమని పేర్కొంటోంది.

గతంలో మాటలతో దూకుడు చూపిన నాయకుడు ఇప్పుడు తత్వం మారినట్లు చూపడం ప్రజలను నమ్మించడానికి కృషి చేస్తోందని విమర్శిస్తున్నారు. మరికొందరు ఇది ప్రభుత్వ పాలనలో నూతన మార్గాలను సూచించవచ్చని అంటున్నారు.సభలో ఆయన చేసిన ప్రకటనలు ప్రభుత్వ పాలనపై విశ్వాసం పెంచాయని ప్రజలు భావిస్తున్నారు. రవాణా, మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# దండోరా ప్రసాద్ మాదిగకి ఘన నివాళులు



అలంపూర్ డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ అంబేద్కర్ విగ్రహం దగ్గర కీ"శే" దండోరా ప్రసాద్ మాదిగ 11 వ, వర్ధంతిని పురస్కరించుకొని ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రసాద్ మాదిగ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ దండోరా ప్రసాద్ ఎమ్మార్పీఎస్ కు చేసిన ఎన్నో సేవలు మరువలేమని కొనీయాడారు. అలాగే మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్లి ముందుండి ఎస్ సి. వర్గీకరణ కోసం ఎన్నో పోరాటాలు చేశారు. ప్రసాద్ లేని లోటు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు పులికల్ ప్రభాకర్ అయిజ ఆంజనేయులు, అడ్వకేట్ విజయ్, హనుమంతు, డాక్టర్ రాజు, గట్టు మండల నాయకులు ఇమ్మానియేల్, ఏసన్న, ప్రకాష్, క్రిస్టఫర్, యేసు రాజు సునంద, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా విజయోత్సవాల అభివృద్ధి పనుల జాతర





అశ్వరావుపేట డిసెంబర్04(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా విజయోత్సవాలు నియోజకవర్గాల వ్యాప్తంగా అభివృద్ధి పనుల జాతరలో భాగంగా అశ్వరావుపేట నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట మండలం నారవారిగూడెం నారవారిగూడెం కాలనీ అశ్వారావుపేట ఊట్లపల్లి వినాయకపురం మల్లాయిగూడెం కావడిగుండ్ల పెంచికలపాడు గాండ్లగూడెం బచ్చువారిగూడెం గుమ్మడవల్లి కోయరంగాపురం నారాయణపురం ఆసుపాక కొత్తమామిళ్లవారి గూడెం తిరుమలకుంట గ్రామాలలో నూతనంగా నిర్మించిన సీ సీ రోడ్లను ప్రారంభించారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణలక్ష్మీ షాదీముభారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు.6 కోట్ల 80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం85 మంది లబ్ధిదారులకు 63 లక్షల 84 వేల 764 రూపాయల విలువైన చెక్కులు పంపిణీ40 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాలు రామన్నగూడెం, మల్లాయిగూడెం గ్రామాలలోప్రారంభోత్సవంతిమ్మాపురం వద్ద ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ద్వారా నాటిన 50 హెక్టర్లలో నూతన ప్లాంటేషన్ ప్రారంభం కావడిగుండ్ల గ్రామంలో పూర్తి వసతులతో నిర్మించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ రెసిడెన్షియల్ క్వార్టర్ ప్రారంభోత్సవం ఎమ్మెల్యే గారి దత్తత గ్రామం చెన్నాపురం సందర్శన కోటి ఆరు లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు డ్రైనేజీలు మంచినీటి వసతుల పరిశీలన గ్రామానికి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అదే గ్రామంలో రోడ్డు నిర్మాణంలో స్థలం కోల్పోతున్న సోడెం దుర్గారావు కు ఇంటిస్థలం కోసం స్వయంగా ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారుపెద్దవాగు ప్రాజెక్ట్ రింగుబండ పనులు పరిశీలనస్థానిక రైతులు అధైర్య పడొద్దు ఏ ఒక్కరికీ నష్టం జరగదని హామీ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మ రాంబాబు , జూపల్లి రమేష్ సుంకవల్లి వీరభద్రరావు ,జూపల్లి ప్రమోద్ , సూరనేని ఫణి , నండ్రు రమేష్ , ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , పిఆర్డిఈ శ్రీధర్ , ఆర్ఐ కృష్ణ , పలు శాఖల అధికారులు, మిండా హరి , నార్లపాటి అశోక్ , వేల్పుల సత్యనారాయణ , ఆకుల శ్రీను , గుమ్మడివల్లి రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నర్సంపేటలో భారీ ర్యాలీ.

**కులాలకు పార్టీలకు అతీతంగా పాల్గొన్న హిందూ బంధువులు.**

**అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ.**




నర్సంపేట డిసెంబర్04(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలో బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్నటువంటి దాడులకు నిరసనగా అలాగే ఇస్కాన్ స్వామి చిన్మయ దాస్ ప్రభువును వేంటనే విడుదల చేయాలనీ హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు మోతె సమ్మిరెడ్డి, ఉపాధ్యక్షులు అంద్రు వనజ, విహెచ్పి కార్యదర్శి వేల్పుల శ్రీధర్, మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్నటువంటి దాడులపై మరియు స్వామీజీ ల అరెస్ట్ లపై యావత్ ప్రపంచ దేశాలు స్పందించాలి అక్కడ బలవంతంగా ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తున్న హిందువులను భయపెట్టి దాడులు చేస్తు రాజీనామా చేపిస్తు దేవాలయాలపై దాడులు చేస్తూ అక్కడి హిందువుల మాన ప్రాణాలు తీస్తున్నారని తక్షణమే యు ఎన్ ఓ కూడా స్పందించి బంగ్లాదేశ్ లో మైనారిటీ గా వున్న హిందువుల హక్కులను కాపాడాలని కోరుతూ ప్రపంచ హిందువులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వివిధ హిందూ సంఘాల నాయకులు హిందూ బంధువులు బిజెపి కాంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ గోగుల రానా ప్రతాప్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను సత్కరించిన మహిళా అధ్యక్షురాలు బాలలక్ష్మి



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి : టిఆర్ఎస్ పోలీస్ బ్యూరో సభ్యులు ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ ను టిఆర్ఎస్ రాజపేట మండల మహిళా విభాగ0 అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి శాలువాతో సత్కరించారు. బుధవారం ఆమె తెలిపిన వివరాల ప్రకారం గురుకులాల బాట కార్యక్రమంలో భాగంగా రాజపేటకు వచ్చిన సందర్భంగా స్వాగతం పలుకుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. పిఏసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, ఎర్ర గోకుల జస్వంత్, రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, నాగిర్తి గోపి తదితరులున్నారు.

# చల్లూరు శివాలయంలో అయ్యప్ప స్వామికి అభిషేక పూజలు .



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి : రాజపేట మండలం చల్లూరు గ్రామంలో శివాలయంలో బుధవారం అయ్యప్ప స్వామికి అభిషేక పూజలు నిర్వహించారు. గురుస్వామి సత్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా అయ్యప్ప మాలధారణ భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి నామస్మరణ భజనలతో ప్రాంతమంతా మార్మోగింది.

# మల్యాల పాఠశాలలో స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ, మధ్యాహ్న భోజన పరిశీలన



పెద్దపల్లి జిల్లా: డిసెంబర్, 4 (వుదయం) ప్రతినిధి కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ మరియు మధ్యాహ్న భోజన పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, వారితో స్నేహపూర్వకంగా మాట్లాడారు. అనంతరం అక్షిత విద్యా ఫౌండేషన్, హైదరాబాద్ తరఫున ఓడేటి సునిత అందజేసిన స్పోర్ట్స్ దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, "విద్యార్థుల క్రీడా నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి క్రీడల ప్రాధాన్యం ఎంతైనా కీలకం'' అని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు దివిటి సత్యలక్ష్మి మాట్లాడుతూ, "అక్షిత విద్యా ఫౌండేషన్ సహకారం మన పాఠశాలకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోంది.

ఇలాంటి దాతృత్వ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు సహాయపడతాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇలాంటి చర్యలు పాఠ

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేత



రాయపర్తి డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాల మామిడాల యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కు సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పక తప్పదని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి, నిరంజన్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లు గబ్బెట బాబు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పంబ ఆరట్ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి ఆహ్వానం.

**శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్, నర్సంపేట అయ్యప్ప స్వాములు.**



నర్సంపేట డిసెంబర్04(వుదయం ప్రతినిధి): శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ వారు ప్రతి సంవత్సరం 09.12.2024 నిర్వహిస్తున్న పంబా ఆరాట్ మహొత్సవ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ ట్రస్ట్ మరియు అయ్యప్ప స్వాములు నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని ఆహ్వానించడం జరిగింది. అయ్యప్ప స్వామి భక్తునిగా గత 21 సంవత్సరాలుగా పంబా ఆరాట్ మహా అన్నదాన ( ప%శీ%బా సద్ది) కార్యక్రమానికి దాతగా పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్, అధ్యక్షులు సైప సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, మరియు ఇతర ఆలయ కమిటీ సభ్యులు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి పాల్గొన్న రోశయ్య వర్ధంతికి తరలిన రాజపేట ఆర్యవైశ్యులు . యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొన్న మాజీ గవర్నర్, మాజీ ముఖ్యమంత్రి కొనిజెటి రోశయ్య మూడవ వర్ధంతి కార్యక్రమానికి రాజపేట మండల ఆర్యవైశ్యులు తరలి వెళ్లారు. బుధవారం హైదరాబాదులో జరిగిన ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ అధ్యక్షులు బెజుగం రాజేశ్వర్, యువజన విభాగం మండల అధ్యక్షులు నంగునూరు రాజు, మండల కోశాధికారి గంగిశెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్, మండల సీనియర్ నాయకులు బెజుగం శ్రీనివాసులు, మండల శాఖ అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.. హైదరాబాదులో రోశయ్య విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం, ఆర్యవైశ్యుల వ్యాపార అభివృద్ధికి పూర్తి సహాయ సహకారం అందిస్తానని చెప్పడం, ఆర్యవైశ్యులు నిబద్ధతతో ఉంటారని ముఖ్యమంత్రి తెలపడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# తొొరూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కలిసిన బాల్యమిత్రులు

రాయపర్తి డిసెంబర్ 4 : తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్లతిరుపతి రెడ్డిని బాల్యమిత్రుల ఆధ్వర్యంలో అనుమాండ్ల తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బాల్య మిత్రులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజాసేవకుడిగా గుర్తింపు తెచ్చుకోవాలని మా బాల్యమిత్రు లు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవితో రైతులకు అందవలసిన మౌలిక సదుపాయాలను సమర్ధవంతంగా నిర్వహిస్తారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గూడ రాజిరెడ్డి, ఉమ్మ గాని విజయ్ కుమార్, వడకపురం నాగేశ్వరరావు, పబ్బోజు రాజేందర్, కర్ణాకర్ రెడ్డి, కమ్మగాని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చకుండ విజయోత్సవాలు నిర్వహించుకోవడం సిగ్గుచేటు

**బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి**







గద్వాల డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక, విజయోత్సవాల కోసం కోట్లు ఖర్చు చేయడం వల్ల ప్రజలు ఆశ్చర్యపోతున్నారని జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి అన్నారు. వంద రోజుల్లో హామీలు నెరవేరుస్తా అని చెప్పిఅధికారంలోకి వచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచారని విమర్శించారు.

గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటిలు,66 మోసాలు పేరుతో గద్దెనెక్కి ఏ ఒక్క గ్యారెంటీ పూర్తి గా అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండ గడుతూ బుధవారం రోజు గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా నుండి వైఎస్సార్ చౌక్, అంబేద్కర్ చౌక్, రాజీవ్ మార్గ్ కూడలిలో పెద్ద ఎత్తున బైకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం వైయస్సార్ చౌక్ దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంకు ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసారని అందులో భాగంగా మహాలక్ష్మి, గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ పేరుతో మహిళలను, రైతు బంధు, వడ్లకు బోనస్, కౌలు రైతులకు రైతు బంధు అంటూ తెలంగాణ రైతులను నట్టేటముంచేశాడు. 4,000 పింఛను అంటూ వృద్ధులకు,6000 వేల పింఛన్ అంటూ వికలాంగులకు మోసం చేశాడు. హామీలు అమలు చేయకపోగా తెలంగాణ రాష్ట్రంను అప్పులపాలు చేసిన రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రనికి ముఖ్యమంత్రిగా అనర్హుడు అంటూ జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. గద్వాల నియోజకవర్గంకు గత ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. అలంపూర్ నియోజకవర్గం లో ఆర్డీఎస్ చివరి ఆయకట్టుకు నీరు ఇస్తామన్న అని హామీ, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుట, గుర్రం గడ్డ బ్రిడ్జి పెండింగ్, జూరాల దగ్గర బృందావన్ గార్డెన్ నత్త నడకన పనులు, గట్టు ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు వాయిదాలకే పరిమితం, కెటిదొడ్డిలో ఎస్టీ స్కూల్, నెట్టెంపాడు పెండింగ్ పనులు, నియోజకవర్గంకు సంబంధించిన ఆర్ అండ్ బి రోడ్లు అస్థవ్యస్థం, గద్వాల మున్సిపాలిటీ కి 100 కోట్ల నిధులు ఇవన్ని అమలుకాని హామీలు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మీర్జాపూర్ రామచంద్ర రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణ వేణి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెందొడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్, మండల అధ్యక్షులు పాల్వాయి రాముడు, హానిమి రెడ్డి, రాజేష్, రాష్ట్ర బిజెవైఎం కార్యవర్గ సభ్యుడు ఢిల్లీ వాలా క్రిష్ణ, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అనిల్, బిజెపి సీనియర్ నాయకులు దరూర్ కిష్టన్న, మధుసూదన్, నల్లా రెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంబరాలు ఎవరికోసం..ఎందుకోసం...

**ఏడాది సబ్ ప్లాన్ అమలు తీరు తెన్నులపై రేవంత్ రెడ్డి చర్చకు సిద్ధమా**

**ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ విధానం స్పష్టం చేయాలని**

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ డిమాండ్**

హైద్రాబాద్ డిసెంబర్ 4()కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంబరాలు ఎవరి కోసం చేస్తున్నారని,అది వారికే అర్థం కావడం లేదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూసుప్రీం కోర్టు తీర్పు వెలువడిన కొద్దీ గంటలకే వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని రేవంత్ రెడ్డి చెప్పారుదేశంలోనే వర్గీకరణ చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పిన ముఖ్యమంత్రి ఒక్క అడుగు ముందుకు వేయలేదని విమర్శించారు. జకీయంగా మాదిగలను ముంచింది కాంగ్రెస్ పార్టీ అని,సబ్ ప్లాన్ ను ముఖ్యమంత్రి నిర్వీర్యం చేస్తుంటే ఉప ముఖ్యమంత్రి, స్పీకర్ నోరు మెదపడం లేదన్నారు. మాలలను ఒక కాంగ్రెస్ నాయకుడు రెచ్చ గొడుతున్నారన్నారు. మాదిగలను ఒక వెట్కపు ముంచి.. మరో వెట్కపు మాలలను రెచ్చ గొడుతున్నారు ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ విధానం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ను చట్ట సభల్లో అడుగు పెట్టకుండా ఓడించి, అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని,ఏడాది సబ్ ప్లాన్ అమలు తీరు తెన్నులపై రేవంత్ రెడ్డి చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. 6 అబద్ధాలు, 66 మోసాలతో బీజేపీ వేసిన ఛార్జ్ షీట్ కి కాంగ్రెస్ సమాధానం చెప్పలేకపోతుంది ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ వ్యవహారంలో కేటీఆర్ ఏమీ సమాధానం చెబుతారని ప్రశ్నించారుదళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న కేసీఆర్ చెయ్యకుండా పబ్బం గడుపుకున్నారుఎస్సీ వర్గీకరణను దేశంలో అమలు చేసిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతానని రేవంత్ రెడ్డి చెప్పారుఛార్జ్ షీట్ పెట్టే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదన్నారు

# అభివృద్ధికి ఆమడదూరంలో గద్వాల నియోజక వర్గం

**-గద్వాల ఎమ్మెల్యే బండ్లపై మండిపడిన**
**-బి ఆర్ ఎస్ నాయకులు రంగం జయపాల్ రెడ్డి**



గద్వాల డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి): గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎన్నుకోబడి సంవత్సరం పూర్తి చేసుకున్న నియోజక వర్గంలో అభివృద్ధి ఎక్కడ జరగలేదని బి ఆర్ ఎస్ నాయకులు రంగం జయపక్ రెడ్డి అన్నారు. గద్వాల్ నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం కోసం కీలకమైన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని రంగం జయపాల్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆయన మాట్లాడుతూ గద్వాల్ నియోజకవర్గంలో అనేక హామీలను ఇచ్చిన గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి వాటిని గాలికి వదిలేసి అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. నియోజక వర్గంలో రోడ్ల పై ఉన్న ప్రతి కంకర రాయి ఎమ్మెల్యే నిర్లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. గద్వాల్ నియోజక వర్గంలో నెట్టెంపాడు, గట్టు ప్రాజెక్టుల పనులు ఇంకా పూర్తవ్వడం లేదు. దీనివల్ల రైతులకు నీరు అందడం ఆలస్యమైందని తెలిపారు. నియోజకవర్గంలో నాలుగు దిక్కుల రోడ్లు, కనీసం కొన్ని రోడ్లు రెండేళ్ల క్రితం ప్రారంభమైనా, ఇప్పటికీ అవి పూర్తి కాలేదు. రోడ్లు కుంగిపోయాయి? ప్రయాణికులు ప్రమాదాలకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెట్టంపాడు, గట్టు ప్రాజెక్టులు ప్రారంభమై ఏళ్ల తరబడిన, కానీ ఇప్పటి వరకు పూర్తి కాకపోవడం శోచనీయం అన్నా

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 04(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా ప్రజా కళాయాత్ర తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ఓనపాకల కుమార్ నేతృతంలో బుధవారం ప్రభుత్వ పథకలపై విస్తృత ప్రచారాన్ని మహాదేవపూర్ మండలంలో నిర్వహించారు మహాదేవపూర్ మండలంలోని పూసుకుపల్లి, మద్దులపల్లి, నాగపల్లి, గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి ఆరు గ్యారెంటీ లపై విస్తృత ప్రచారాని వారి ఆటపాటల మాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచే విధంగా కార్యక్రమాన్ని చేపట్టారు కళాయాత్ర కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్యస్పందన ఏర్పడింది ఈ సందర్భంగా ఓనపాకల కుమార్ మాట్లాడుతూ గత నెల 19వ తేదీన సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కళాయాత్ర 16వ రోజు మహాదేవపూర్ కు చేరుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలపై కళాజాత నిర్వహించడం జరిగిందని అన్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు సన్న వరి ధాన్యానికి బోనస్ గా 500, వంట గ్యాస్ 500, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితం, ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు రైతు రుణమాఫీ రెండు లక్షలు పైన అనేక రకాల పాటలు పాడుతూ ప్రదర్శన చేస్తూ ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో కళాకారులు ఆత్మకూరు మహేందర్,సోదారి నురేందర్,కమ్మల ప్రవీణ్ కుమార్,చీకట్ల శంకర్,చిలుముల మధుబాబు,పులి రాధిక,జాడి సుమలత,సిగ్గం శిరీష,కాస స్వాతి,గడ్డం నాగమణి లు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ...

**-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



కోరుట్ల డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 32 వ వార్డులో 10.5 లక్షల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్డు డ్రైనేజ్ స్లాబ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 32వ వార్డులో 40 లక్షల పనులు ఇంకా మిగిలె ఉన్నాయని ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పట్టణంలో కాంట్రాక్టర్ లకు 5 కోట్ల బకాయిలు చెల్లించడం జరిగిందన్నారు జగిత్యాల పట్టణంలో కోట్ల లో అభివృద్ధి పనులకి నిధులు ఖర్చు చేశామని కండ్ల పల్లి ముప్పాళ్ళ చెరువులో చేపలు వదలడం జరిగిందన్నారు రైతులకు ఏక మొత్తంలో 18 వేల కోట్లు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనన్నారు రైతుబంధుకు కూడా త్వరలోనే నిధులు మంజూరు అవుతాయని మహిళల కోసం 500 గ్యాస్ గృహాలకు ఉచిత కరెంట్ ఉచిత బస్ ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు జగిత్యాల పట్టణం నలువైపులా అభివృద్ధి చేయడానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు ఈకార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి ఏ ఈ అనిల్ కౌన్సిలర్లు కుసరి అనిల్ పిట్ట ధర్మరాజు పంబాల రాం కుమార్ జుంభర్తీ రాజ్ కుమార్ కూతురు రాజేష్ నాయకులు కొలగాని సత్యం కూతురు శేఖర్ గట్టు రాజు ప్రభాత్ సింగ్ ఠాకూర్ శ్రీరామ్ భిక్షపతి పవన్ గౌడ్ చిట్ల మనోహర్ ఏనుగుల రాజు వెంకన్న కొంద్ర నర్సయ్య బింగి రాజశేఖర్ మహేష్ కాముని బుచ్చయ్య సిరికొండ అనిల్ తదితరులు పాల్గొన్నారు

# గుట్ట మల్లన్న ఆలయ నిర్మాణానికి భూమి పూజ...

**-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



కోరుట్ల డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గొల్లపల్లె గ్రామంలో గట్టు మల్లన్న దేవుని ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ గట్టు మల్లన్న స్వామి ఆలయం చాలా మహిమ గల ఆలయమనీ వెల్దుర్తి గొల్లపల్లె వంజారీ పల్లి నర్సింగ పూర్ గ్రామ ప్రజలు దాదాపు 300 మంది గుట్టపై స్వామి వారికి 1 కిమీ మేర శ్రమ దానంతో మెట్లు నిర్మాణం చేపట్టడం స్ఫూర్తిదాయకమన్నారు గ్రామాల మధ్య ఐక్యతకు నిదర్శనమని వెల్దుర్తి గొల్ల పల్లె కి పల్లె దవాఖానా మంజూరు చేస్తానని పశువుల ఆసుపత్రి కి సైతం నిదులు మంజూరు చేయటం జరిగిందని అభివృద్ధికి కృషి చేస్తానన్నారు బావాజీ పల్లి రోడ్డు మంజూరు అయింది టెండర్ వల్ల కొంత ఆలస్యం అవుతుందన్నారు గొల్ల పల్లె కు 5 లక్షల సీసీ రోడ్డు మంజూరు చేయటం జరిగింది త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ప్రభుత్వంతో కలిసి పని చేస్తానని అభివృద్ధికి కృషి చేస్తానన్నారు ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ప్రవీణ్ పకాష్ మాజీ ఉప సర్పంచ్ తిరుపతి వెంకటేష్ మాజీ ఎంపీటీసీ శేఖర్ సదాశివ రావు నరేందర్ రావు శ్రీనివాస్ రావు శాంతపు రావు వెంకటేష్ శ్రీకాంత్ మహేష్ గౌడ్ విజయ్ మాజీ ఎంపిటిసి శంకర్ గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి:
రాజపేట మండలం పుట్టాగూడెం తండాలో భూక్యా విఠల్ నాయక్ అనారోగ్యం కారణంగా చనిపోగా కుటుంబానికి బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ రాంజీ నాయక్ 50 కిలోల బియ్యం అందచేశారు.
ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ విఠల్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ నాయక్, రమేష్ నాయక్ చందు నాయక్ రవి నాయక్ శ్రీకాంత్ నాయక్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అతిథి అధ్యాపకుడి కొరకు దరఖాస్తులకు ఆహ్వానం



అలంపూర్ డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ జూనియర్ కళాశాల మానోపాడు లోని గణితశాస్త్ర అతిథి అధ్యాపకుడి కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి యం.హృదయరాజు పత్రికాముఖంగా కోరారు.పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో గణిత శాస్త్రము చేసి ఉండవలెనని, గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో గణితంలో 50% మార్కులకు తగ్గకుండా ఉండాలి. వ్యక్తిగత వివరాలతో %ూజ% మెమో, ఇంటర్మీడియట్,డిగ్రీ పీజీ సర్టిఫికెట్లు జతపరిచి 7-12- 2024 అనగా శనివారం సాయంత్రం 4 గంటల లోపల జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి శ్రీ యం.హృదయరాజు సార్ గారు అభ్యర్థులను పత్రికా ముఖంగా కోరినారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి జిల్లా: డిసెంబర్ (వుదయం) ప్రతినిధి, శ్రీరాంపూర్ మండలంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు.
మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ దివ్యాంగుల ప్రతిభ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని, వారు ప్రేరణగా నిలిచే వ్యక్తులైన స్టీఫెన్ హాకింగ్, థామస్ ఎడిసన్, హెలెన్ కెల్లర్, సుధా చంద్రన్ వంటి మహానుభావుల గురించి వివరించారు. తల్లిదండ్రులు దివ్యాంగ పిల్లలను ప్రోత్సహించి, భరోసా కల్పించాలని సూచించారు. శ్రీరాంపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ దివ్యాంగ బాలలను ప్రేమతో పోషించి భగవంతుని వరంగా భావించాలని అన్నారు. కార్యక్రమంలో క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు అత్తె రాజారాం, సుమలత, వనజతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ గా రజినీకాంత్ ఏకగ్రీవం

**-రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్**



ఖానాపురం డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నందగిరి రజినీకాంత్ ను గుర్తించి గుమ్మడి జిల్లా ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ గా ఏకగ్రీవంగా నందగిరి రజినీకాంత్ నియమించినట్లు రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల పోరం కన్వీనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలుపుతూ నా నియామకానికి కృషి చేసిన రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడీకు,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డికి,జిల్లాల, డివిజన్, మండల, గ్రామాల ఉద్యమకారులకు పేరుపేరునా పత్రికా ముఖంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# ఆరట్టు సుబ్రహ్మణ్య షష్టి కరపత్ర ఆవిష్కరణ...

**-శాశ్వత అన్నదాన పథకానికి విరాళం...**



కోరుట్ల డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి) ప్రతి ఏటా స్థానిక అయ్యప్ప ఆలయంలో నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా ఆరట్టు సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాల కరపత్రాలను ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాము శర్మ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా మెట్పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అయ్యప్ప దీక్ష సీనియర్ గురుస్వామి ఖ్యాతం వెంకన్న లక్ష్మీ దంపతులు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం కోరుట్ల పట్టణ అయ్యప్ప గుట్టపై గల అయ్యప్ప స్వామి జ్ఞాన సరస్వతి సహిత శనేశ్వర దేవాలయంలో నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకంలో 15116 రూపాయలు విరాళాన్ని చెల్లించి సభ్యత్వాన్ని స్వీకరించారు ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయ కమిటీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురు స్వామి మాట్లాడుతూ శాశ్వత అన్నదాన పథకంలో చేరిన దాతలు పేరు శాశ్వతంగా శిలాఫలకంపై చెక్కించి అట్టి రూపాయలను ఏటా నిర్వహించే పలు ఉత్సవాలలో అన్న ప్రసాదానికి ఉపయోగిస్తామని దాతలు అధిక సంఖ్యలో ఇట్టి శాశ్వత అన్నదాన పథకంలో చేరాలని భక్తులకు ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన సహాయ కార్యదర్శులు తోటరాజు కాసు క్రాంతి ఉపాధ్యక్షులు నిమిషా కవి నాగరాజు గౌరవ సలహాదారు మర్రిపెల్లి రవి గౌడ్ పడాల గణేష్ మిట్టపల్లి నరేందర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ దివ్యంగా దినోత్సవ వేడుకలు...



కోరుట్ల డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ భవితా కేంద్రం (ఎం ఆర్ సి) లో ప్రపంచ దివ్యంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేష్ విచ్చేసి మాట్లాడుతూ సమగ్ర శిక్ష విద్యాశాఖ నుండి దివ్యాంగ విద్యార్థులకు అందే సౌకర్యాలు ఉపకరణాలు గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు అనంతరం ఫిజియోథెరపీ డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహిస్తున్నామని దివ్యంగా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు ఈ సందర్భంగా ఆటల పాటల పోటీలలో గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి ఆనంద్ రావు సిహెచ్ కృష్ణమోహన్రావు ఏ శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల మార్కండేయ విధి ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు దామోదర్ స్పెషల్ టీచర్ ఉపేందర్ భవిత రిసోర్స్ పర్సన్స్ భాగ్యలక్ష్మి ప్రవంతి సాయమ్మ సి ఆర్ పి లు పి గంగాధర్ దేవేందర్ కార్తీక్ సిసిఓ లు రాజేశ్వర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 04(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు ఆరోపించారు బుధవారం మహదేవపూర్ మండలం కాలేశ్వరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీతో కలిసి సందర్శించరు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కుమ్మరి రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సంబంధించి గత కొన్ని సంవత్సరాలుగా వాష్రూమ్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా డ్రింకింగ్ వాటర్ విద్యార్థులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు దాంతోపాటు. మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు కాళేశ్వరం లోనే ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 160 పైన విద్యార్థులు ఉన్నారని ఇప్పటివరకు పాఠశాలలో వాష్రూమ్స్ ఏర్పాటు చేయకపోవడం అనేది సిగ్గుచేటు అన్నారు తక్షణమే కాళేశ్వరంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తూ వాష్రూమ్స్ ఏర్పాటు చేయాలి అన్నారు ఇప్పుడు ఉన్నటువంటి వాష్రూమ్స్ కు సంబంధించి ఇవి కేవలం కాళేశ్వరం జాతర లేక పుష్కరాలు జరుగుతే క్యాంపులు నిర్వహించినటువంటి అధికారల కోసం ఏర్పాటు చేసినటువంటివి అని కనీసం అ వష్ రూమ్స్ కూడా శుభ్రంగా ఉంచడంలేదని వాటర్ సప్లై లేదు అని విద్యార్థులు తెలిపారు అని అన్నారు దీనిపైన పలుమార్లు సంబంధించిన అధికారులకు కూడా కలిసి మాట్లాడడం జరిగిందని కనీసం ఎలాంటి స్పందన లేదు తక్షణమే స్పందించని అధికారుల పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే విడుదల చేయాలి దాంతోపాటు ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి అయ్యేలాగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని తెలిపారు.

# రేవంత్ రెడ్డి పాలనలో ఫుడ్ పాయిజన్ తో విలవిలలాడుతున్న గురుకులాలు



కాసిపేట డిసెంబర్ 4 (వుదయం విలేకరి): బెల్లంపల్లి లో గాల కాసిపేట మండలంలోని తెలంగాణ గిరిజన ఆశ్రమ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల లను పరిశీలించడానికి వెళ్ళిన బి ఆర్ ఎస్ వి నాయకులను లోపలకి వెళ్లకుండా గేటుకు తాళాలు వేయించడం పై ఆగ్రహం వ్యక్తం చేసిన బి ఆర్ ఎస్ వి నాయకులు ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ శాంతియుతంగా సామరస్యంగా గురుకుల పాఠశాలలకు వెళ్లి సమస్యలు తెలుసుకునేందుకు వెళ్తున్న తమను లోనికి వెళ్లనివ్వకుండా గురుకుల పాఠశాల గేట్ల కు తాళాలు వేయడం దుర్మార్గం అని అన్నారు నిర్బంధించిన మాత్రాన మా పోరాటం ఆగదు నువ్వు చేసే పాపాలను ప్రజలకు తెలిసేలా వివరించి చెప్తామని అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా పాఠశాలల ప్రిన్సిపాల్ లు లోపల నుంచి బయటకు వచ్చి, గేటు బయటనే నిలబెట్టి మాట్లాడమంటే రేవంత్ రెడ్డి భయపడుతున్నట్టే అని అన్నారు రేవంత్ రెడ్డి మౌలిక వసతులు కల్పించక భయంతో నేడు గురుకుల పాఠశాల పైన ఆంక్షలు విధించడం సిగ్గుచేటు దుర్మార్గం అని విద్యార్థులకు సరైన మౌలిక వసతులు కల్పించి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు కదా అని ప్రశ్నించారు రాష్ట్రంలో.ఇప్పటికే విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో విలువలు ఆడుతూ 48 మంది ప్రాణాలు కోల్పోయారని విద్యార్థులను పొట్టన పెట్టుకున్న దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని అన్నారు రాష్ట్రంలో ఈ 11 నెలల పాలనలో గురుకుల పాఠశాలల్లో సాంఘిక సంక్షేమ హాస్టల్ లో మధ్యాహ్న భోజనం తినే విద్యార్థుల పరిస్థితి చూస్తా ఉంటే అగమ్యగోచారం కన్నీళ్లు వస్తున్నాయి గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నీటి వసతి లేదు, నాణ్యమైన భోజనం లేదు, కిటికీ లు లేవు, కిటికీలకు జాలిలు లేవు, అద్దె భవనాలకు కిరాయి చెల్లించడం లేదు అని మొత్తం నాసిరకం సరుకులు తెచ్చి విద్యార్థులకు పెడుతున్నారు అని అన్నారు వసతులు కల్పించే వరకు రేవంత్ రెడ్డి పై పోరాటం చేస్తూనే ఉంటాం అని హెచ్చరించారు.గురుకుల పాఠశాలలోని విద్యార్థులు తాగు నీరు లేక ఇబ్బంది పడుతున్నారని రెండు రోజులకోసారి స్నానం చేస్తున్నారని కాంపౌండ్ వాల్ సరిగా లేక లోపలికి పందులు వస్తున్నాయి, రూము ల్లోకి పాములు వస్తున్నాయని విద్యార్థులు వాపోతున్నారు అని తెలిపారు యాజమాన్యం విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బయట చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు అని అన్నారు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పిల్లలు కలవడానికి పర్మిషన్ ఇవ్వకుండా గేటు ముందే ఆపడం పై మండిపడ్డారు ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ వి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు అరుణ్, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు మారం మహేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ ఆడే బాదు, మాజీ ఉప సర్పంచల ఫోరం మండల అధ్యక్షులు బోయిని తిరుపతి యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సుమన్, వేటేల్లి నరేష్ యాదవ్, రోషన్, సాయికుమార్,హర్షవర్ధన్, కార్తీక్. కార్యకర్తలు పాల్గొన్నారు

# బంగ్లాదేశ్ సంఘటనపై రాజాపేటలో నిరసన



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి: బంగ్లాదేశ్లో సంఘటనపై రాజాపేట లో బుధవారం కొద్దిసేపు వ్యాపార సంస్థలు బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. మార్త జగదీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, యువజన విభాగము అధ్యక్షులు నంగునూరు రాజు, మండల కోశాధికారి గంగిశెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్, కోశాధికారి బెజగం చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు. రాజాపేట మండలం బేగంపేట హరే రామ హరే కృష్ణ భక్త బృందం వారు బంగ్లాదేశ్లో అరెస్ట్ అయిన ఇస్కాన్ సభ్యుడు చిన్మయి కృష్ణ దాస్ విడుదల కోసం బేగంపేట గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు . ఇటీవల బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇస్కాన్ సభ్యుడు చిన్మయి కృష్ణదాస్ ని దేశద్రోహం కేసు పెట్టి అక్రమంగా అరెస్టు చేసిన విషయం బేగంపేట లో స్పందించారు. ఆయన తరపున బంగ్లాదేశ్ కోర్టులో కేసు వాదించడానికి ఒప్పుకున్న లాయర్ నీ అమానుషంగా హత్య చేయడం జరిగిందన్నారు . ఒకప్పుడు బంగ్లాదేశ్ లో వరదలు వచ్చినప్పుడు ఇస్కాన్ సంస్థ నుండి ఆయన ఆహార పదార్థాలు అందించి బంగ్లాదేశ్ ప్రజలకు సేవ చేసిన తనని ఈ విధంగా కుట్రతో అరెస్టు చేయడం చాలా బాధాకరమని బంగ్లాదేశ్ లో మైనర్టీలుగా ఉన్న హిందువులపై మత ఛాందసవాదులు ఇళ్లను ధ్వంసం చేయడం, హిందువులను అత్యాచారాలు, హత్యలు చేయడం వాటిని గురించి ప్రశ్నించినందుకు చిన్మయి కృష్ణ దాస్ ని దేశద్రోహం కింద అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులను ఉల్లంఘించడమే అవుతుందన్నారు . బంగ్లాదేశ్ నిరంకుశ విధానాన్ని బేగంపేట హరే రామ హరే కృష్ణ భక్త బృందం తీవ్రంగా ఖండించారు. బంగ్లాదేశ్ లోని హిందువుల ను రక్షించడానికి తెలంగాణ లోని నాయకులు, మేధావులు ప్రజా ప్రతినిధులు తమ యొక్క గొంతును వినిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. చిన్మయి కృష్ణ దాస్ ని విడిపించడానికి అవసరమగు భారత ప్రభుత్వం దౌత్యపరమైన చర్యలను చేపట్ట వలసిందిగా కోరారు . ఈ కార్యక్రమంలో హరే రామ హరే కృష్ణ భక్తబృందం అధ్యక్షులు చెడదీపు సత్యనారాయణ, ముఖ్య అతిథి బూర్గు శేఖర్ రెడ్డి , మహంకాళి నర్సింహులు, కృష్ణ, మల్లేశం, రామచంద్రం, హరినాథ్, ఇంద్రారెడ్డి, సిద్ధు, అంబా బాయ్, జయమ్మ, భారతమ్మ, నిర్మల, కవిత కావ్య వీరమని మరియు బేగంపేట ప్రజలు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలి...

**-తేమ శాతం లేకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి...**
**-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి) ఐకెపి కేంద్రంలో ఏర్పాటు చేసిన వివరాలు పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు బుధవారం పెగడపల్లి మండలం ఐతుపల్లి గ్రామంలో ఐకెపి ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగునీటి వసతి కల్పించాలని సూచించారు ఆధార్ పట్టా పాస్ బుక్ వంటి వివరాలను కేంద్రంలో పెట్టాలని సూచించారు అనంతరం ఆరబోసిన ధాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించారు కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని గన్ని బ్యాగులు టార్పలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని అకాల వర్షాల పడే అవకాశం ఉన్నందున ఐకెపి సెంటర్లలో ధాన్యం తడవకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు రైతులు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలని తెలిపారు రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చెయ్యాలని అధికారులకు ఆదేశించారు ఎలక్ట్రికల్ కాంట ను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి పి మధు సుధన్ ఎమ్మార్వో ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి జన్మదిన వేడుకలు...



కోరుట్ల డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి జన్మదిన వేడుకలను కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నేతలు కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుల సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఏలేటి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ శివ సైనారెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు బలపడిందని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా భారతీయ జనతా పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ అనమర్ధ విధానాల మీద ఎప్పటికప్పుడు నిరసన కార్యక్రమాలు నిర్వహించారని యువతి యువకుల హక్కుల కోసం పోరాటం చేశారని రాష్ట్రంలో కాంగ్రెస్సు అధికారంలోకి తీసుకురావడానికి శివసేన రెడ్డి అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ ఈ భాగం తమవంతుగా అహర్నిశలు కష్టపడి పని చేయడం అదేవిధంగా పార్టీ అధికారంలోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాస సంజీవ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్ కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు సరికెల్లా నరేష్ మ్యాదరి లక్ష్మణ్ నాయకులు బద్ది మురళి పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బన్న రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాగిలం భాస్కర్ మర్రిపల్లి జనార్ధన్ అయిలాపూర్ మహేష్ కడకుంట్ల గంగాధర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సైదుగంగాధర్ మహేష్ ఎడ్ల రమేష్ బోయిని నాగరాజు జోగినిపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ కుమార్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తూ సీఎం నే విమర్శించడానికి సిగ్గనిపించడం లేదా సంజయ్...

**-కోరుట్ల ఎమ్మెల్యేను నిలదీసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి) ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూర్చే చెక్కులను పంపిణీ చేస్తూ అదే వేదికపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం అసమర్థ సంజయ్ అబద్దాలు చెప్పడానికి సిగ్గు అనిపించడం లేదా అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని నిలదీశారు బుధవారం పత్రిక విలేకరులతో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు 400 కోట్ల రూపాయలు అందజేస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఈ ఒక్క సంవత్సరంలోనే 830 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని సిఎంఆర్ఎఫ్ రూపంలో అందజేసిందన్నారు విద్య కోసం గతంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసిన దానికంటే పదింతల డబ్బు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ ఒక్క సంవత్సరంలోనే ఖర్చు చేసిందన్నారు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇటీవల నియోజకవర్గంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఈ విషయం స్పష్టం చేశారని అప్పుడు అదే వేదికపై ఉన్న కల్వకుంట్ల సంజయ్ ఈ విషయం మర్చిపోయావా అని అన్నారు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి మతిమరుపు ఎక్కువని ముందు ఈ మతిమరుపుకి వైద్యం చేయించుకోమని జువ్వాడి కృష్ణారావు సూచించారు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ 2009 నుండి ని తండ్రి కోరుట్ల శాసనసభ్యులుగా ఉన్న ఆ తర్వాత నీవు ఎమ్మెల్యే వై ఇప్పటి వరకు ప్రజలకు ఏం చేశారు చెప్పకుండా కేవలం రాష్ట్ర ప్రభుత్వం ను విమర్శించడమే పనిగా పెట్టుకుని అబద్దాలతో అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు పశు వైద్య కళాశాల స్థాపించి ఉమ్మడి రాష్ట్రంలోని ఎందరో విద్యార్థులకు విద్యనందించే కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రత్నాకర్ రావు మంత్రిగా ఉన్న సమయంలో చేపట్టిందని అందుకు నిదర్శనమే శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాల అని అన్నారు అంతకుముందు కోరుట్లకు ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేస్తే నీ తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆ తిరుమల ఇంజనీరింగ్ కళాశాలను ఇక్కడి నుంచి తరలించుకుని పోయి హైదరాబాదులో పెట్టి ఆస్తులు కూడబెట్టుకున్నారని ఇది మీ తండ్రి కొడుకులు కాదా అని కృష్ణారావు నిలదీశారు నియోజకవర్గంలోని ముత్యంపేట గ్రామంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రభుత్వ రంగంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీని స్థాపించిందని సక్రమంగా నడిచి రైతులకు లాభాలు అర్జించి పెడుతున్నటువంటి ఫ్యాక్టరీని మీ స్వార్థం కోసం కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రంలోనే నిజాం షుగర్ ఫ్యాక్టరీలు నడవకుండా చేసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిదేనన్నారు తెలంగాణ రాష్ట్రంలో గత కెసిఆర్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల నెత్తిన భారం వేసిందని ఈ అప్పుకు వడ్డీ రూపంలోనే రోజుకు 200 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి కల్పించిందని ఇది నిజం కాదా అని అన్నారు ఆ ఏడు లక్షల కోట్ల డబ్బంతా ఎక్కడికి పోయింది కాళేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి లక్ష కోట్లు దుర్వినియోగం చేశారని కానీ ఒక్క చుక్క కూడా రైతులకు ఉపయోగపడే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిలువలేకపోయిందని కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించినటువంటి శ్రీరాంసాగర్ నాగార్జునసాగర్ పులిచింతల జూరాల శ్రీశైలం భీమా నెట్టెంపాడు ఎల్లంపల్లి శ్రీపాద సాగర్ లాంటి ఏ ఒక్క ప్రాజెక్ట్ అయిన కూలిపోయిందా కాళేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి లక్ష కోట్లు దోచారని అందులో మీ తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు 100 కోట్ల పని పేరుతో ప్రాజెక్టు నిర్వీర్యం కావడానికి మీ తండ్రి కూడా కారణమని అందులో మీ కుటుంబం ఎంత డబ్బు అవినీతికి పాల్పడిందో ప్రజలందరికీ తెలుసునని జువ్వాడి కృష్ణారావు అన్నారు కల్వకుంట్ల కుటుంబం వేలకోట్ల అక్రమ సంపాదన చేశారని కృష్ణారావు విమర్శించారు అక్రమ సంపాదనలో కల్వకుంట్ల కుటుంబం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని కృష్ణ రావు అన్నారు ఒళ్ళు దగ్గర పెట్టుకుని కల్వకుంట్ల సంజయ్ ప్రవర్తిస్తే బాగుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీ ఫామ్ హౌస్ పాలనను బద్దలు కొట్టి ప్రజా పాలన తీసుకొచ్చాడని దీనిని జీర్ణించుకోలేక రేవంత్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా హెచ్చరించారు

# మండల తహసిల్దార్ కార్యాలయ ఆకస్మిక తనిఖీ...

**-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి) పెగడపెల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సంబంధించిన రికార్డ్స్ సరిగ్గా నమోదు ఉన్నాయా లేదా అని పరిశీలించారు అనంతరం ధరణి సమస్యలు ఆఫీసుకు వచ్చే అన్ని దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆర్జీలను ప్రజలకు అందించాలని ఆదేశించారు అనంతరం రికార్డ్ గది ఫైల్స్ ఆన్లైన్లో దరఖాస్తుల నమోదు ప్రక్రియను పరిశీలించారు ఎమ్మార్వో ఆఫీసు కు వచ్చే దరఖాస్తుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు అలాగే ప్రజావాణి ఫిర్యాదులను కూడా వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు అధికారులందరు సమయపాలన పాటించాలని సూచించారు ఆఫీస్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తో పాటు జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్ ఎమ్మార్వో మండల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సూరమ్మ చెరువు కుడి కాలువ నిర్మాన భూసేకరణన్ని బహిష్కరణ...

**-మన్నెగూడెం రైతులు గౌడ కులస్తులు...**



కోరుట్ల డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి) కలికోట సూరమ్మ చెరువు కుడికాలువ నిర్మాణం చేయుటకు భూసేకరణ నిమిత్తం వారం రోజుల క్రితం ప్రాథమిక నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేసింది ఇట్టి భూసేకరణ నిమిత్తం బుధవారం మన్నెగూడెం గ్రామంలో రెవెన్యూ అధికారులు గ్రామ సభ నిర్వహించారు ఇట్టి ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ భూములు ఇచ్చుటకు నిరాకరిస్తూ రైతులు గౌడ సంఘ సభ్యులు రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు మన్నెగూడెం పరిధిలోని భూ నిర్వాసిత బాధితులందరూ కలిసి ఇట్టి భూసేకరణ నిలుపుదల చేసి మాకు న్యాయం చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు ఈ భూసేకరణలో పూర్తిగా చిన్న సన్న కారు రైతులు అలాగే గౌడ కులస్థులందరం ఉన్నామని మా కుటుంబాలకు జీవనాధారం ఈ భూములపై ఆధారపడి ఉందని మా కుటుంబ పోషణ జరగాలంటే ఈ భూములే మాకు ఆధారమని కావున ఇట్టి భూమి ఇచ్చుటకు మేము అంగీకారంగా లేమని తెలియపరుస్తూ గ్రామ సభను బహిష్కరిస్తూ ఏకవాక్య తీర్మానం చేశారు అనంతరం బాధితులందరూ కలిసి భూ సేకరణ నిలుపుదల చేస్తూ ప్రాథమిక నోటిఫికేషన్ రద్దు చేయాలని రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు ఈకార్యక్రమంలో రైతులు పెడిమల్ల గంగాధర్ కొండ కిషన్ కటకం నరహరి తిప్పిరెడ్డి రాజారెడ్డి సుధవేణి రాజన్న సిహెచ్ రవీందర్ రావు సుధవేణి రవి బొడ్డు బక్కన్న ఇతర రైతులు గౌడ కులం సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ...

**-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి) పెగడపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ మాడల్ స్కూల్ ని బుధవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు అదే విధంగా విద్యా ప్రమాణాలు మౌళిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారా లేదా అని ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులను ఉపద్యాయులు ఏ విదంగా బోధిస్తున్నారని అడగడం జరిగింది అలాగే సెలబస్ ఎంతవరకు అయిందని తెలుసుకున్నారు 10వ తరగతి విద్యార్థులకు 100 శాతం ఉత్తీర్ణత వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద వహించి 100 శాతం ప్రగతి సాధించే విధంగా విద్యా బోధనకు కృషి చేయాలన్నారు అనంతరం విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన అహర పదార్థాలు తగిన సమయ పాలన పాటించాలని అధికారులకు సూచించారు ఈకార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి పి మధు సుధన్ జిల్లా విద్యాధికారి కె రాము ఎమ్మార్వో ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు

# మాజీ ముఖ్యమంత్రి వర్ధంతి వేడుకలు...



కోరుట్ల డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుల సూచన మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి వేడుకలను కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఇందులో భాగంగా ముందుగా ఆయన రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సంజీవ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు సరికెల్లా నరేష్ మ్యాదరి లక్ష్మణ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండ్ల రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్ది మురళి జాగిలం భాస్కర్ మర్రిపల్లి జనార్ధన్ అయిలాపూర్ మహేష్ కడకుంట్ల గంగాధర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సైదుగంగాధర్ మహేష్ ఎడ్ల రమేష్ బోయిని నాగరాజు జోగినిపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ కుమార్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్యారంటీల గారడితో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

**-6 అబద్ధాలు.. 66 మోసాలు...**
**-అన్నదాత అరిగోశలు.. మోసపోయిన మహిళలు...**
**-ఉద్యోగుల గోసలు...**
**-కాంగ్రెస్ సంవత్సర పాలనలో జగిత్యాల అభివృద్ధి ఏది...**
**-ప్రశ్నించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి**



కోరుట్ల డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ అప్రజాస్వామిక మోసపూరిత పాలనలో గోస పడుతున్న బాధితులకు భరోసానిచ్చేందుకు భారతీయ జనతా పార్టీ భరోసా కల్పించేందుకు బిజెపి రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు జగిత్యాల నియోజకవర్గంలో ప్రజావ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఆరు గ్యారంటీల అమలుపై చార్జిషీట్ విడుదల చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి ఈసందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి ఏడాది పాలనను పూర్తి చేసుకుంది కానీ నమ్మి ఓటు వేసిన ప్రజల జీవితాల్లో మార్పు మాత్రం రాలేదు కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు గ్యారెంటీల గారడితో తెలంగాణ ప్రజలను అనేక రకాలుగా దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు విజయోత్సవాల పేరిట మరిన్ని అబద్ధాల ప్రచారానికి తెరలేపుతోంది డిసెంబర్ 7న కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలపై భారతీయ జనతా పార్టీ తెలంగాణ ప్రజల తరఫున విడుదల చేస్తున్న చార్జ్షీట్ జగిత్యాల నియోజకవర్గంలో ప్రధాన సమస్య అయిన యావర్ రోడ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలు ఇప్పటివరకు ముందుకు సాగని పరిస్థితి జగిత్యాల నియోజకవర్గంలో ఒకరు 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు మరొకరు జగిత్యాల అభివృద్ధి కోసమని కాంగ్రెస్ పార్టీలో దొంగ చాటున చేరారు కానీ అభివృద్ధి మాత్రం కాలేదు రైతులందరికీ 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ ఏకకాలంలో చేస్తామన్నారు కానీ అది కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు ప్రతి ఏటా రైతు భరోసా కింద రైతులు కౌలు రైతులకు ఎకరానికి ఇస్తామన్న 15 వేల రూపాయలు ఇప్పటి వరకు ఇవ్వకుండా మోసం చేసింది యువ వికాసం కింద విద్యార్థులకు ఇస్తామన్న 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు అనే అమలుకు నోచుకోలేదు అదే విధంగా నిరుద్యోగులకు నెలకు 4 వేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందని ద్రాక్ష గానే మిగిలింది మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం అమలు చేశామని ప్రగల్బాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం బస్సులను తగ్గించడంతో రద్దీ పెరిగి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కావస్తున్న ఇంత వరకు ఏ ఒక్కరికి కొత్త పెన్షన్ మంజూరు కాలేదు ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన మాటను ఇప్పటి వరకు నిలబెట్టుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడిచినా కూడా బీసీ డిక్లరేషన్ కానీ సబ్ ప్లాన్ కానీ అమలు చేయలేదన్నారు అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఏ ఒక్క అర్హుడికి కూడా రేషన్ కార్డు అందరి పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళల భద్రత ప్రమాదంలో పడిందని మహిళలపై వేధింపుల కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత పాలనతో తెలంగాణ రాష్ట్రం మరింత అప్పుల ఊగులోకి కూరుకుపోతుందన్నారు ఈకార్యక్రమంలో జగిత్యాల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రంగు గోపాల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి అడెపు నర్సయ్య రామ్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఆముదరాజు సిరికొండ రాజన్న జిల్లా కోశాధికారి సుంకేట దశరథ రెడ్డి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్ పూజారి శ్రీనివాస్ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత టౌన్ ఇంచార్జ్ మ్యాదరి అశోక్ పవన్ సింగ్ గాదాస్ రాజేందర్ సింగం పద్మ దీటి వెంకటేష్ చెరుకు గంగారెడ్డి మహేష్ యాదవ్ కందుకూరి లక్ష్మణ్ చిట్యాల రాము భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బార్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న మాజీ డిఎస్పి ఎమ్మెల్సీ అభ్యర్థి గంగాధర్...



కోరుట్ల డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి గంగాధర్ పాల్గొని మాట్లాడుతూ టీచర్స్ కు ఎమ్మెల్సీ ఉన్నట్లుగా న్యాయవాదులకు ఎమ్మెల్సీ నియోజకవర్గం ఉండాలన్నారు 50 సంవత్సరాల క్రితం ఏర్పాటైన ఎమ్మెల్సీ నిర్మాణం ప్రస్తుత అంశాలను దృష్టిలో పెట్టుకొని సవరించావల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు దేశ నిర్మాణం కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ ని న్యాయవాదిగా క్యాబినెట్ లోకి తీసుకుని న్యాయ సేవలను పొందిన విషయాన్ని ఈ సందర్భంగా గంగాధర్ గుర్తు చేస్తూ విధాన నిర్ణయాల్లో చట్టాల రూపకల్పనలో సమాజాన్ని వ్యవస్థను నిర్దిష్ట రూపంలో దిద్దడంలో చట్టసభలలో న్యాయవాదులు పాత్ర కీలకమైనది కావున తనను గెలిపించినట్లయితే న్యాయవాదులకు ఎమ్మెల్సీ నియోజకవర్గం సాధనకై పాటుపడతానని వాగ్దానం చేశారు సమాజంలో ఉన్న సమస్యలపై పోరాటం జరగడం లేదని విద్యావంతులు చట్ట సభల్లో ఉన్నప్పుడే సమసమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు అందుకు విద్యావంతులు చైతన్యంతో ఓటు వేయాలని పిలుపునిచ్చారు తాను డీఎస్పీ పోస్ట్ ను వదులుకొని ప్రశ్నించే గొంతుకగా ప్రజల ముందుకు వచ్చి పట్టభద్రుల ఆశీస్సులతో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్నానన్నారు కావున తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి మొదటి (1) ప్రాధాన్యత ఓటుతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు ఇట్టి సమావేశంలో లక్ష్మణ్ రెడ్డి. జగిత్యాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి మాజీ ప్రెసిడెంట్ ప్రముఖ న్యాయవాదులు మహమ్మద్ సలీం పుప్పాల సత్యనారాయణ బిట్ల నర్సయ్య మల్లయ్య క్యాస రఘునందన్ రెడ్డి కొను లక్ష్మణ్ సురేష్ కుమార్ విశాల్ రాజ్ నికిత్ రెడ్డి శేర్ నర్సారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులందరూ మూకుమ్మడిగా తమ సంపూర్ణ మద్దతు తెలిపారు

# సెంట్రల్ లైటింగ్ పనుల పరిశీలన



బెల్లంపల్లి, డిసెంబరు04 (వుదయం ప్రతినిధి): బెల్లంపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి కన్నాల ఆంజనేయ విగ్రహం వరకు సెంట్రల్ లైటింగ్ పనుల ఏర్పాట్లను బుధవారం 13వ వార్డు కౌన్సిలర్ టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్, ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్ట్ అధికారి సునీల్, ఇంజనీర్ మహేష్ లు పరిశీలించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ హైదరాబాదులోని ఎన్ హెచ్ ఏ ఐ ఆర్ ఓ కు వినతి పత్రం అందజేయగా పనులను పరిశీలించినట్లు తెలిపారు.

# మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు పై సస్పెన్షన్ వేటు



సూర్యాపేట ,మఠంపల్లి డిసెంబర్ 4(వుదయం): మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు ను విధులనుంది సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ. మట్టపల్లికి చెందిన వ్యక్తి అమెరికాలో స్థిరపడగా వారికి చెందిన కారు సొంత అవసరాల కోసం వాడుకుని, తిరిగి ఇవ్వకుండా ఆ వ్యక్తిని ఇబ్బందులు పెట్టటంతో భాదితుడు మూడు రోజుల క్రితం డీజీపీ, జిల్లా ఎస్పీకి మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయడం తో అధికారులు విచారణ చేపట్టిన అధికారులు విచారణ లో వాస్తవం తెలియడం తో రామాంజనేయులు ను సస్పెండ్ చేసారు.గతంలో సూర్యాపేట జిల్లా అనంతగిరి, నల్లగొండ జిల్లా చింతపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ అవినీతి ఆరోపణలతో సస్పెండ్ అయ్యారు.

